Regd. No. HNb. 58

12 పేజీలు 75 పైసలు

19-11-1982 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు . నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 46

SUGUNA
అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు
సుగుణా
Phone: 5189 Res. 5152
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మద్రాసు బస్టాండు రోడ్డు-నెల్లూరు-1.

We accept
Andhra Bancard
VIMAL
VIMAL
SILK HOUSE
KAPU STREET-NELLORE
PHONE : 5420

# విజయభాస్కర రెడ్డి బండి గతుకులబాటలో పడింది!

ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డికి రాష్ట్ర పాలనం అనుకున్నంత సుగమంగా లేదు. ఆయన అనుకున్నట్టు బండి పట్టాలపై నడవడం లేదు; గతుకుల ఆయన అనుయాయులు శిరాకులో పడ్డారు. శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్ర పర్యటనకు వచ్చి వెళ్ళేంతవరకు ఆయనను రాష్ట్ర వ్యవహారాలపై పూర్తిగా పట్టు అనుకున్నారు. విజయభాస్కరరెడ్డి తనది భిన్నమైన నాయకత్వమన్న అభిప్రాయం మొదట్లో కలిగించారు. ఆయన ఢిల్లీవెడితే శ్రీమతి ఇందిరాగాంధిని మాత్రమే చూసి

## ప్రదేశ్ కాంగ్రెస్ ఏర్‌బస్!

64మంది మంత్రులకే అంజయ్యను అవహేళన చేశాం- ఏర్‌బస్ మంత్రివర్గం అంటూ. 96మంది సభ్యులుగల ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని ఏపేరతో పిలవాల్నోమరి- ఏర్‌బస్ అని తప్ప కొత్తపేరే ముంది? అధ్యక్షుడుకాక 12మంది ఉపాధ్యక్షులు, 11మంది ప్రధానకార్యదర్శులు, 11మంది కార్యదర్శులు, 58 మంది సభ్యులు, మంత్రులుకాక 13మంది ప్రత్యేక ఆహ్వానితులు, ఒక కోశాధికారి- ఈ నేంతాడువాలక మరికొందరినికూడా చేరుస్తా నంటున్నారు అధ్యక్షుడు వెంకటస్వామి ఈపుష్పక విమానంలో!

మంది ఎక్కువైనందువల్ల స్థలం ఇబ్బందేమీ లేదు- గాంధీభవన్‌లో ప్రకాశింపాలుంది!

బాటలో పడింది కొన్నిరోజులుగా జరిగిన సంఘటనలు ఆయనస్థానని దెబ్బతీశాయి. విజయభాస్కర రెడ్డి తిరుగులేని నాయకుడుగా రూపొందలేడని ఎదురుచూసిన వున్నట్టే కనిపించింది. ఇంతకాలంగా రాష్ట్ర వ్యవహారాలపై పెత్తనం చలాయిస్తున్న కొందరు కేంద్ర మంత్రులకు ఇక కష్టకాలం రానున్నదనికూడా చాలామంది కేంద్రమంత్రులమకాని, మూపర్వతి పార్టీనాయకులనుకాని చూడకుండానే హైదరాబాదు వచ్చిన సందర్భాలు వున్నాయి.

—తరు: 7వ పేజీలో

నాయుడుగారికి అభినందన-
జనార్ధనరెడ్డిగారికి కృతజ్ఞత

మా నాయకుడు, శాసనసభ్యుడు
శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు

నెల్లూరుజిల్లా ఇందిరాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నియమింపబడడం జిల్లాలో పార్టీ శ్రేయస్సుకు ప్రగతికి శ్రీరామరక్ష. ఆయన నీతినిజాయితీలతో, దీక్షదక్షతలతో ప్రజాసేవా నిరతితో పార్టీని ముందుకు నడిపించగల ధీశాలి, అనుభవశాలి. ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ అద్వితీయంగా పురోగమించగలదని ఆశిస్తూ

మా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము.

జిల్లా కాంగ్రెస్ వాదులందరూ హర్షించే
ఈ నియామకానికి కారణభూతులైన
మన జిల్లా నాయకుడు, మన మంత్రి
శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారికి
మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

-పాపకన్ను రాజశేఖరరెడ్డి,
అధ్యక్షుడు, పంచాయితీ సమితి, రాపూరు.



జన్మదిన శుభాకాంక్షలు
(ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 65 వ జన్మదినం నేడే- నవంబరు 19)

కొర్నా బలరామయ్య & సన్స్
(మామిడి చెట్టు, రైస్‌మిల్లు, - పోలీస్ స్టేషన్ దగ్గర)
గాంధీవీధి, నవాబుపేట - నెల్లూరు ఫోన్: 3221
మా వద్ద మేలురకం బి. ఆర్. 20. ఎమర్జెన్సీ, విత్తనాలు, సంకరజాతి బియ్యం, చంద్రమార్కు బియ్యం దొరుకును.

# సర్వోదయ సూర్యుని అస్తమయం!

సర్వోదయ మహర్షి ఆచార్య వినోబా భావే 15 తేది అస్తమించారు. పదిరోజుల క్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. తర్వాతనుంచి ఆయన అన్నపానాదులు మాని, మందులు కూడా నిరాకరించారు; తనువు చాలించడానికే నిశ్చయించు కున్నారు. ప్రధాని ఇందిరాగాంధి, మరెందరో వన్నిహితులు ఎంతగా కోరినా ఆయన వైద్యచికిత్స చేయించుకోలేదు. వినోబాజీ ఒక మహర్షిగా జీవించడమేకాదు, మరణించాడుకూడా!

వినోబాజీ గాంధేయవాది, గాంధీజీ ప్రియశిష్యుడు. గాంధీజీకి నెహ్రూ రాజకీయవారసుడైతే, వినోబాజీ ఆధ్యాత్మిక వారసుడు. కడపటి శ్వాసదాకా గాంధీ మార్గాన్ని వదలని మహాయోగి ఆయన.

హృదయ పరివర్తనద్వారా సమాజాన్ని మార్చాలని వినోబాజీ ఆశించారు. భూస్వాములు స్వచ్ఛందంగా తమ భూములను దానం చేయాలని; ఆ భూమిని పేదలకు పంచిపెట్టి వారి ఆర్థిక పామాజిక స్థితిని బాగుపర్చాలని ఆయన చేపట్టిన భూదానోద్యమానికి శ్రీకారం చుట్టింది ఆంధ్రదేశమే. 1951లో నల్గొండ జిల్లాలోని పోచంపల్లి గ్రామంలో ఒక భూస్వామి వినోబాజీకి వందయెకరాలు దానం చేశారు; దాంతో భూదానోద్యమం ఆరంభమైంది. ఐదుకోట్ల ఎకరాల భూమిని సేకరించి పేదలకు పంచిపెట్టాలని వినోబాజీ సంకల్పం. ఐతే ఆయన సేకరించగలిగింది 40, 50 లక్షల ఎకరాలు మాత్రమే. అదీ నిరుపయోగమైన భూమి.

భూదానోద్యమంతో ఈ సమాజం పరదని వినోబాజీ గుర్తించకపోవచ్చు కానీ, ఆయన దృఢదీక్ష, చిత్తశుద్ధి, నైతికబలం అద్వితీయమైనవి; అనన్యసామాన్యమైనవన్నా! ఆయన ఎంచుకున్న మార్గాన్ని ఆయన ఏనాడూ విడనాడలేదు. సర్వోదయసిద్ధాంతాన్ని ఆయన విశ్వసించారు. పచ్చినెత్తురు తాగే హంతకులలో హృదయ పరివర్తన తీసుకురావడానికి ఆయన ఉద్యమించారు. చంబల్ లోయలో ఎందరో దోపిడీగాళ్ళకు కపాయి గుండెల్లో మానవతాదీపం వెలిగించారు.

—కొరవ 10 వ పేజీలో



# నిమ్మ, చెరకు రైతులకు సాయంఅందజేసేదెప్పుడు?

ఇటీవల సంభవించిన తుఫానులో తీవ్రంగా నష్టపోయింది రైతులు-ముఖ్యంగా నిమ్మరైతులు. ఈ రెండు మూడు నెలల్లో చేతికందనున్న కోట్లాది రూపాయల నిమ్మఫలితాన్ని నిర్దాక్షిణ్యంగా ప్రకృతి చిదిమివేసుకున్నది. పోయినవి పోగా, విరిగిపోయిన చెట్లను లేవదీసి తిరిగి నిలబెట్టేందుకు రైతులు ఎంతో ఖర్చుచేయాల్సివస్తుంది. అంతేకాకుండా పోయేవి ఒక ఎరువులు కొని రాలు వెయ్యాలి. లేకపోతే అవిగ్రాకవు.

నిమ్మతోటలకు ఎకరాకు రు 1250 మార్జిన్ మనీక్రింద యిస్తామని: దానివల్ల

## జనవాణి

బ్యాంకులనుంచి రు 5000 లు అప్పుగా పొందే అవకాశం రైతులకు కల్పిస్తామని; తర్వాత మార్జిన్ మనీని సబ్సిడీగా మారుస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. నిమ్మతోటల విస్తీర్ణాన్ని, జరిగిన నష్టాన్ని అంచనావేసేందుకు అధికారులు జిల్లాలో పర్యటించడంకూడా జరిగింది.

ఐనా ఇంతదాకా రైతులకు ఎటువంటి సాయమూ అందలేదు. తుఫానువచ్చి నెల దాటింది. ఆర్థికస్తోమతవున్న రైతులు ఎటాగో కోలుకున్నారు. కాని నిమ్మతోటలనే నమ్ముకొనివున్న చిన్నరైతు కిది చావుదెబ్బ అయింది. ప్రభుత్వం సాయం అందిస్తుం దనే ఆశతో వారింకా ఎదురుచూస్తున్నారు. ఎరువులు మందులు కొనాలంటే డబ్బుకావాలి. ఇది ఏ అంటువోజా చేతికి అందే సమయంకాదు. ప్రభుత్వం ఆదుకొంటేతప్ప నిమ్మరైతులు కోలుకోలేరు.

ప్రభుత్వవైఖరి చూస్తుంటే, రైతులకు సాయం అందచేయడంలో అలస్యమైనా పర్వాలేదన్నట్లుంది. కాని సకాలంలో అందని సాయం నిష్ఫలం, నిరుపయోగం.

తుఫానులో యిళ్ళు పోయినవారికి వెంటనే సాయం అందజేశారు. మరి రైతుల విషయంలో మాత్రం యింత అలస్యం ఎందుకు?

గూడూరు —కె. దశరథరామరెడ్డి

## చెరకు చూస్తే కడుపు తరుక్కుపోతుంది!

కురుగొండ, పరిసరగ్రామాలలో కోవూరు చక్కెరఫాక్టరీ ప్రోత్సాహంతో గతసంవత్సరం సుమారు 400ఎకరాల్లో చెరకు వేశారు. చెరకు విస్తీర్ణం, పేత ఖర్చులు ఎక్కువైనందువల్ల రైతులకు ఏమీ మిగల్లేదు. ఈసంవత్సరం ఎకరాకు ఐదారువేలు మిగుల్తుందని రైతులు ఆశించారు.

—కొరవ 10 వ పేజీలో

## వాకాటి వీరారెడ్డి ముగింపు

మద్రాసు రాయపేటలో పీటర్స్ రోడ్డులో 'వాకాటి వీరరాఘవరెడ్డి ధర్మశాల' అనే బోర్డు చూసినప్పటినుంచీ ఎవరీ వీరరాఘవరెడ్డి-ఎవరి ఆశ్వర పోతుంటే వాళ్లే. మద్రాసు మహానగరానికి వచ్చిపోయే అనాధుల కోసం ధర్మసత్రం నెలకొల్పిన ఆ మహనీయుడిని గూర్చి తెలుసుకోవాలని ఆసక్తికూడా వుండేది.

వీరరాఘవరెడ్డిగార్ని గూర్చి, సత్రాన్ని గూర్చి ఇటీవల 'జమీన్ రైతు' రాసిన వ్యాసాలు (అక్టోబరు 15, 22 తేదులు) చదివాము. సత్రం పుట్టు పూర్వోత్తరాలు, అది నెలకొల్పిననాటి చారిత్రక విషయాలు, ప్రస్తుత పరిస్థితులు - అన్నీ వివరంగా, విపులంగా చెప్పారు; అందుకు ధన్యవాదాలు.

ఐతే వీరారెడ్డిగారి జీవితం అసంపూర్ణంగా వదిలేశారు. ఆయన చివర్లో వున్నారా? ఉంటే ఎక్కడున్నారు? లేక మరణించారా? ఎప్పుడు? ఈ వివరాలు తెలియచేస్తే బాగుంటుంది.

మద్రాసు —కె. సుబ్బారెడ్డి

[వాకాటి వీరారెడ్డిగారు 1964 ఏప్రిల్ 17 తేది మద్రాసులో కన్నుమూశారు. అప్పటికాయనకు 97 ఏళ్ళు. వీరారెడ్డిగారి మరణానికి కొన్నిరోజులు ముందుగా సత్రాన్ని విశ్వవిద్యాలయానికి వదలాలనే ప్రతిపాదన వచ్చింది. ఆర్. ఎల్. రెడ్డిగారు ఒక ప్రకటనచేశారు. దానిమీద 18-3-1964 'జమీన్ రైతు' సంచికలో- "....ఎవ్వరికి మానవసేవాదివ్యాంగా ఈ సత్రంవెలిసిందో ఆ వీరారెడ్డిగారే, శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి ప్రకటనమూలమువ్వటి నుండి ఆహార నిహారాలుగూడా మాని పగలంతా తన్మారగని, సొంతం సత్యాన్ని అన్యాక్రాంతం చేయనీయకండి అనే వారికి బాధకల్గించిందని తెలుస్తున్న "దని రాసింది.

తర్వాత మరొక నెలకే వీరారెడ్డిగారు చనిపోయారు. ఆయన "చనిపోయేరోజు కూడా, పోయినవారితో మాటలాడుగా మాట్లాడుతుంటా"రని: "అంత్యకాలంలో శ్రీ వీరారెడ్డికి తనపేరవున్న సత్రావ్యవహారం తీవ్ర ఖేదాన్ని కల్గించింది. దానితో వారు కృంగిపోయారు. నిద్రాహారాలు మానేశారు. సత్ర అస్తిత్వాన్ని శాశ్వతంగా నిలపాలనే వారి కోరిక నెరవేర్చవలసిన బాధ్యత మనందరిదీ" అని జమీన్ రైతు (తే 24-4-64) రాసింది.

ఇదీ వాకాటి వీరారెడ్డిగారి ముగింపు.

—సం॥]

## మేము-మీరు

## తుపానులో...

నెల్లూరుజిల్లా చరిత్రపుటలలో నిలిచిపోయే సంఘటన జరిగినప్పుడు ఆ సమాచారాన్ని అందుకోవడంలో 'జమీన్ రైతు'

—కొరవ 10 వ పేజీలో

శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానం
జన్నవాడ - నెల్లూరుజిల్లా

ఆహ్వానము

శ్రీ దుందుభినామ సంవత్సర కార్తీకమాస చతుర్దశి
మంగళవారం 30—11—82 తేది
సాయంత్రం 6-00 గంటలకు

కృత్తికాదీపోత్సవము

అతి వైభవముగా జరుగును.

భక్తులెల్లరు శ్రీవార్లను దర్శించి తరించప్రార్థన.

- ఉభయకర్త -
శ్రీమతి కందికట్టు రాజేశ్వరమ్మ
శివాజీనగర్ - నెల్లూరు.

- భవదీయులు -
దేవస్థాన ధర్మకర్తల మండలి.

వాకాడు విద్యాసంస్థలు పునః ప్రారంభం

తుపాను సందర్భముగా తే 4-12-82 ది వరకు పొడిగింపబడిన సెలవులు, ఆనియాక్రీడల సెలవులు రద్దయినందువలన వాకాడులోని విద్యాసంస్థలన్నియూ తే 22—11—82 ది సోమవారము నుండి పునః ప్రారంభమగును.

-కరెస్పాండెంటు.

Kelvinator
REFRIGERATORS (SALES & SERVICE)
OFF SEASON PRICES
ESTD 1939
సాయినాథన్ & కంపెనీ
ట్రంకురోడ్డు - నెల్లూరు ఫోన్: 5078

KELVINATOR
INTRODUCING
SHORTLY
NEW FACIA
165 Lts.
BUY THE BEST ONE

## అభ్యర్థుల నిర్ణయంలో పప్పులో కాలువేశారా.... గోవిందా!

# ఈసారి గట్టిగింజలే నిలుస్తాయి!

నెల్లూరుజిల్లా
రాజకీయాలు-
ఎన్నికలకు
ముందుగా
ఒక లఘు సమీక్ష

★ మా రాజకీయ పరిశీలకుడు ★

ఇటీవల జమీన్‌రైతులో జిల్లా రాజకీయాల ప్రస్తావన వుండడంలేదెందువల్ల అని ఒక పాఠకమిత్రుడు ప్రశ్నించాడు. సంపాదకుడు ఎం. ఎల్. సి. అయిన కారణంగా వ్యక్తిగతమైన మొగమోటాలకు లోనై జిల్లారాజకీయాలు వ్రాయడంలేదని అతని అనుమానం. అది పొరపాటు. అసలు ఏమి విశేషాలున్నాయి. వ్రాయడానికి? ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి ఇక దొరకవచ్చు కావలసినన్ని మసాలా సామాగ్రి!

ప్రస్తుతానికి జనవరి మూడవవారంలో ఎన్నికలు జరగవచ్చునని వూహిస్తున్నారు. అంటే రెండునెలల్లోనే పోలింగు; ఒక నెలలోనే అభ్యర్థుల నిర్ణయం, ప్రచారాలు గిమ్మిక్కులు ప్రారంభం కావలసివుందన్న మాట. కాని ఎందువల్లనో జిల్లాలో ఎన్నికల వాతావరణమే ఇంతవరకు ప్రారంభం కాలేదు. వర్గాలు. అభ్యర్థులను గూర్చిన అంతరంగికచర్చలు, వూహాలుతప్ప బహిరంగంగా ఎటువంటి అలికిడిలేదు. ఒక్క 'ఈనాడు' పత్రిక మాత్రం ఎలక్షన్ ముచ్చట్లు ప్రారంభించింది- అన్యాపదేశంగా!

ఎలక్షన్లంటే ఇతర పార్టీలకంటే కాంగ్రెస్‌దే ముఖ్యం. ఇతర పార్టీలలో గొడవలు తక్కువ. ఒకప్పుడు కాంగ్రెస్ తక్కువ, అన్ని అవలక్షణాలు ఎక్కువగా చోటు చేసికొనివుండేది కాంగ్రెస్ లోనే. కాంగ్రెస్ అంటే 1978 కి ఇప్పటికి తేడావుంది. ఇందిరా కాంగ్రెస్‌లో పోటీచేసేవారికి, బలపరిచేవారికి, ప్రచారం చేసేవారికి అనాడు వాతావరణము, పరిస్థితులు అనుకూలంగా వుండినాయి; మార్గం నిష్కంటకంగా వుండింది. కాంగ్రెస్‌వాదులు చీలిపోయారు కొందరు జనతా, కొందరు కాంగ్రెస్ (ఎస్)కు వెళ్లిపోయారు. ఇందిరా కాంగ్రెస్‌లో నికరమైన కొత్తవారికి చేరింది. అనాడు జిల్లాలో నాయకుడొకరే; అందరూ అతని నాయకత్వాన ఏకగ్రీవంగా నడిచారు. ధనబలం, ఛాపల్యములు, గుర్తు రాజకీయవాదులకు ఓటివ్వవద్దని చెప్పగలిగారు: హరిజన గిరిజన బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఇందిరాకాంగ్రెసే పేదవారికి శరణ్యమని చిత్తశుద్ధితో, ఆత్మవిశ్వాసంతో ఎలుగెత్తి చాటగలిగారు.

ఈనాడు పరిస్థితులు తల్లక్రిందులైనాయి; ఇందిరా కాంగ్రెస్ శక్తి అయిపోయింది; అనాడు ఇం.కాం. గెలవటోదని వేర్వేరు పార్టీలలో దూరినవారందరూ క్రమంగా ఇం. కాం. గుడారంలోకి చేరుకున్నారు; అది మళ్లీ కలగూరగంప అయిపోయింది. అనాటి ఇం. కాం. లోని ఐక్యత ఈనాడులేదు. పార్టీచీలింది; బహునాయకత్వమూ ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో వస్తున్నాయి ఎన్నికలు.

అంతేకాదు; గతపర్యాయం ఇందిరా గాలితో కాసనసభకు కొట్టుకొని వచ్చిన కాలు తరక వరకు ఈ సారి ఓటర్ల పరీక్షకు నిలువగలుగుతుందా అనే సందేహం కలుగుతున్నది. కొందరు కన్నుమిన్ను కానక అధికారాన్ని అతిగాచెలాయించి ప్రజావ్యతిరేకతకు గురియైతే; కొందరు మురాతత్వంతో చేటా అయిపోతే; మరికొందరు ప్రజాసాన్నిహిత్యం తక్కువై దూరమైనారు. అదిగాక కాలు తరక కొట్టుకవచ్చేంతగాలి ఈనాడు లేదు; గట్టిగింజలై తేనేనిలవగలుగుతాయి. ఇందులో గట్టిగింజలను, తరకగింజలను వేర్పరచడంఎట్లా? అది ముఠాతత్వంతో కాకుండా, పార్టీదృష్టితో జరిగేవీలుందా? పంతాలు పట్టింపులు లేకుండా సమ్యక్ దృక్పథంతో ఆలోచించే అవకాశముందా?

తెలుగుదేశంది పెద్దప్రమాదమని ఈ పరిశీలకుడు భావించలేకున్నాడు. 1978 లో జనతా వున్నంత కంటే ఈనాడు తెలుగుదేశం తీవ్రత ఎక్కువా? జనతా టిక్కెట్లకుండిన గిరాకీ ఇం. కాం. అభ్యర్థిత్వాలకుండిందా? ఇం. కాం. అభ్యర్థుల్లో ఒక్కరైనా గెలుస్తారని గట్టిగా గలిగి వుండినారా? ఈసారి అంతకంటే భిన్నంగా వుంటుందని ఎందుకనుకోవాలి అనిపిస్తున్నది. అయితే గతపర్యాయం


—కొరవ 10 వ పేజీలో

# వేరుశనగ దిగుబడి పెరగాలంటే

మన రాష్ట్రంలో సాగెంబలలో వేరుశనగ చాలాముఖ్యమైనపంట రాష్ట్రమంతటా ఏటేటి దాదాపు 11 లక్షల హెక్టార్లలో, వర్షాధారం క్రిందనే దీన్ని పండిస్తున్నారు. వర్షాధారంక్రింద వేరుశనగ దిగుబడి ఎకరాకు సగటున 560 కిలోలవరకు వుంటుంది

వేరుశనగకు ఇసుకతోకూడిన గరప నేలలు చాలాశ్రేష్ఠమైనవి. ఈ భూముల్లో ఊడలు సులభంగా భూమ్యకొనిపోయి, కాయలు పెరిగేదానికి అవరోధంలేకుండా వుంటుంది. వీటిలో తేమతగ్గినా, నేలగట్టి పడదు కాబట్టి, ఊడలకు, కాయలకు ప్రమాదంలేదు.

కాని ఇసుక కలిసిన బంకమట్టి నేలలలో వర్షాభావం వేరుశనగ దిగుబడిని దెబ్బతీస్తున్నది. వీటిలో ఇసుక 70నుంచి 75శాతం, బంకమట్టి 25నుంచి 30శాతం వుంటుంది. వీటిలో మట్టిసాంద్రత (Bulk density) ఒక ఘన సెం.మీ.కు 1.5 గ్రాములకంటే ఎక్కువగావుంటే, మొక్కల



పెరుగుదల, దిగుబడితగ్గిపోతాయని పరిశోధనలో తేలింది. వీటిని సమస్యనేలలు (Problem soils) అని కూడా అంటారు. తేమలేనప్పుడు, ఇవిగట్టిపడి, బండలాగా మారుతాయి. ఊడదిగేదశలో, కాయలు పెరిగేదశలో ఇట్లా వర్షాభావం వల్ల, నేలగట్టిపడితే దిగుబడి చాలా తగ్గిపోతుంది. నేలగట్టిపడితే. ఊడలు భూమిలోకి పొమ్మకొనిపోలేవు.

ఈ భూములలో రైతులు కొన్ని యాజమాన్య పద్ధతులు అవలంబిస్తే, దిగుబడిని తగ్గకుండా కాపాడవచ్చు. వాటిలో ఒకటి-వేరుశనగ విత్తనాలు నాటేముందు ఎకరాటికి ఒకటన్ను పొడిగొట్టిన వేరుశనగ తొక్కలు (Powdered groundnut shells) వేసి, 5 సెం. మీ. లోతుకుపోయేటట్టు కలియదున్నాలి. దీనివల్ల 34.6 శాతం దిగుబడి పెరుగుతుంది. లేదా యకరాటికి 8 టన్నుల దిబ్బపెంట ఎరువువేసినా 20.6 శాతం దిగుబడి పెరుగుతుంది. లేకుంటే ఎకరాటికి 200 కిలోల జిప్సమునువేసి, కలియదున్నాలి దీనివల్ల 18.3 శాతం దిగుబడి పెరుగుతుంది. తిరుపతి, జాతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోచేసిన పరిశోధనలలో ఈఫలితాలు కన్పించాయి.

-కీర్తి వెంకయ్య
ఎం. ఎస్సీ. (అగ్రి)






14వ తేదీ కరీంనగర్ శ్రీ రమీజాబీ దర్గాలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి జనార్దనరెడ్డి ప్రారంభించారు మొదటిచిత్రం. పథకం ప్రారంభమైనట్లుగా జ్యోతివెలిగిస్తున్న కలెక్టర్ కుమారి వజ్జలరావు. రెండవచిత్రం- భోజనం చేస్తున్న పిల్లలతో ముచ్చటలాడుతున్న జనార్దనరెడ్డి, కుడివైపున్నది వజ్జలరావు ఎడ్క శ్రీమతి డాక్టర్ గోపాలకృష్ణ

# మధ్యాహ్న భోజన పథకం ప్రారంభంమాత్రంబ్రహ్మాండం!

మధ్యాహ్న భోజన పథకం- రాష్ట్రమంతటా జరిగినట్లే- మన జిల్లాలో కూడా 14 తేదీ యథావిధిగా ప్రారంభమయింది కొన్ని గ్రామాలలో ప్రారంభోత్సవాలు జరిగితే, కొన్ని గ్రామాలలో ఏ హడావుడీ లేకుండా సాదాసీదాగా జరిగిపోయింది మొత్తమ్మీద జిల్లా అంతటా ఈపథకం ఉత్సాహంగానే జరిగిందనాలి. పత్రికలు బాగాగ్రద్ధచూపు కున్నట్లున్నారు; ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఈ ఊపు ఉత్సాహం కలకాలం చెక్కుచెదరకుండా వుంటే ఈ సేవాదృష్టి చిరకాలం అందరిలోనూ వుంటే, మధ్యాహ్నభోజనపథకం సక్రమంగా జరిగకయేసుకున్నట్లుంది: ప్రభుత్వానికి మంచిపేరు ఎట్లారాకుండాపోతుంది?

జిల్లాలో
ప్రారంభోత్సవాలు

కానీ ఇది చిన్నపనేమీకాదు. మనజిల్లా విషయమేచూడండి- జిల్లాలో ఈ పథకం అమలుజరిపే పాఠశాలలసంఖ్య 2472: విద్యార్థులు 2,34,142 మంది. వీరికి పనిరోజులకు 702టన్నుల 426 కేజీల బియ్యం; 105టన్నులా 370 కేజీల పప్పు; 35టన్నులా 130కేజీల పామోలిన్‌నూనె: కట్టెలు, కూరగాయలు వగైరాలకు తలకు 10పైసల చొప్పున రు 7,02,426 లు ఖర్చవుతాయని అంచనావేశారు. వందమందివిద్యార్థులున్న స్కూలుకి ఒక వంటవాడు, 200మంది వున్న స్కూలుకు ఇద్దరు వంటవాళ్ళు అంతకుమించితే ఒక సర్వెంటు లెక్కన

—కొరవ 7 వ పేజీలో

# దర్గామిట్ట ఇళ్ళస్థలాల కుంభకోణం!

టవున్లో ఇళ్ళస్థలాలకు మించిన గోల్‌మాల్ మరొకటిలేదు. కండగలవాడిదేరాజ్యం అన్నట్లు, నోరగలిగిన వాడిదే స్థలం అయిపోయింది ఇండ్లస్థలాలకు టవున్లో విస్తారంగా అవకాశం వుండింది దర్గామిట్ట, పొదలకూరురోడ్డు మొదట మొదట దరఖాస్తులమీద ప్రభుత్వమే స్థలాలు కేటాయించింది; తర్వాత తర్వాత ఎవరికి ఇష్టంవచ్చినట్లు వారు ఆక్రమించుకున్నారు. ఈ ఆక్రమించుకోవటంలో కొందరు వ్యంతాకి ఆక్రమించుకొని, ఇండ్లుకట్టుకొని కాపురం చేస్తుంటే, కొందరు వ్యాపారరీత్యా ఆక్రమించుకొని సొము చేసుకొన్నారు. అరుకు అందరికీ వ్యాపారమే అయిపోయింది ధరలు పెరిగిపోవడంతో అమ్మకాలు ప్రారంభమైనాయి ఈనాడు లెక్క

సింహపురి
సమస్యలు

తీస్తే చేతులు మారకుండావుండేవి బహు కొద్దిగావుంటాయి.

ఈనుచేతిలో పనికొట్టి మంచిస్థలాలు ప్రభుత్వోద్యోగులు కొట్టేశారు. కలెక్టర్లు, రిప్రిజెంటర్లు, గెజిటెడ్ ఆఫీసర్లు, వివిధ శాఖాధికార్లు, ఒక్కరేమిటి అన్నిరకాల వుద్యోగులు చిన్నపెద్ద పంచుకున్నారు నెల్లూరు నివాసులు కానివారు, ఆపలు పరాయి జిల్లాలవారు సైతం, పంచుకున్నారు వాళ్ళలో ముప్పాతికమంది అమ్ముకొని డబ్బుచేసుకున్నారు. ఈ పందట్లో ఎంతోమంది పేద, మధ్యతరగతులవారు స్థలాలు ఆక్రమించుకున్నారు; కొందరు నివాసానికికాక అనేక ప్లాట్లు దౌర్జన్యంగా కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇట్లా ఆక్రమించుకున్న వారిలోకొందరు పట్టాలు

—కొరవ 12 వ పేజీలో

# కప్పరాళ్ళతిప్పలో బ్యాంకి దోపిడీ ధనం 6 లక్షలు దొరికిందా?

కప్పరాళ్ళతిప్పలో కిందలాగితే డొంకంతా కదిలింది. ఏలూరు సమీపంలోని ఒకగ్రామంలో, ఏడాదిక్రితం ఒకబ్యాంకు దోపిడీ జరిగిందట. దాని ఆచూకీకోసం ప్రయత్నిస్తూ, కప్పరాళ్ళతిప్పకు చెందిన కొందరు దొంగలను ఇటీవల కావలి పోలీసులు పట్టుకున్నారట ఆ బ్యాంకులో దోచుకొన్న దాదాపు ఆరులక్షలరూపాయల డబ్బు వారిదగ్గర దొరికిందట దోపిడీలో మొత్తం 10 లక్షలదాకా పోయినట్లుంది.

అంతవరకేకాదు, ఈ దొరికిన దొంగలను పట్టుకొని కాలుగుతగిలించేసరికి, రాష్ట్రంలో ఇటీవల జరిగిన చాలా దారిదోపిడీలు, పెద్దపెద్ద దొంగతనాలకు సంబంధించిన వివరాలు బయటపడ్డాయట. ఇంకా విశేషమేమిటంటే, కావలిలో పుర ప్రముఖుడుగా చలామణిఅవుతున్న ఒకానొక మాజీనేరస్తుని కూడా దొరికిపోయాడట. ఈ దోపిడీలు, దొంగతనాలు అన్నింటిలో ఆ పోలీసువానికి సంబంధం వున్నట్లు స్పష్టమైన ఆధారాలు దొరికినాయని చెపుతున్నారు

ఈ దొరికిన దొంగలందర్నీ కావలి పోలీసుస్టేషనులో ఇంటరాగేట్ చేస్తున్నట్లు తెలిసింది. ఐతే, ఇప్పటివరకు ఎవర్నీ అరెస్టుచూపలేదట. గుంటూరు డి. ఐ. జి. శ్రీ భాస్కరన్ ఈ కేసుల్లో స్వయంగా దర్యాప్తుచేస్తున్నట్లుంది. అందువల్ల ఇక్కడ పోలీసు అధికారులెవరూ నోరువిప్పి చెప్పలేదు: ఏవివరాలూ దొరకటంలేదు.

### కావలి దొంగలో పట్టపగలు దోపిడీ!

దొంగతనాలకు, దోపిడీలకు కావలి కేంద్రమైపోతున్నది. మొన్న 12 తేదీ

### జిల్లావార్తలు

కావలి ఎల్.ఎం.బి. మేనేజరు శ్రీ రంగారెడ్డి వేణుగోపాలరెడ్డి భార్య, శ్రీమతి శారద దేవి మెడలోనిన నగలంగాను తెంపుకుపోయారట.

అమ్మగారిని బంధువులకోసం, ఆమె ఉదయగిరి రోడ్డులో, ఒక బస్సుకొరకు నిలబడి వుండిందట. ఈలోగా ఒకవ్యక్తి వచ్చి, ఆమె మెడలోని దండ ఊడబెరుక్కొని, శీఘ్రగా వెళ్ళిపోయాడట. ఈలోగా అక్కడే నిలబడి వుండిన మరొకముగ్గురు వ్యక్తులు, దొంగ దొంగ అని అరుస్తూ వెంటపడ్డారట తీరాచూస్తే, ఈ వెనక పరుగెత్తినవారుకూడా ఆ ముఠాలోని దొంగలేనట

పట్టపగలు; రోడ్డుమీద అందరూ చూస్తూనేవున్నారు. దొంగలు మాత్రం తమపని తాము తక్కెట్టుకొని పోయారు. ఎంత బరితెగింపు?

(మరికొన్ని 9 పేజీలో)

కోవూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ లిమిటెడ్ - నెల్లూరు


టెండరు నోటీసు

కోవూరు సహకార చక్కెర కర్మాగారము లిమిటెడ్ పోతిరెడ్డిపాలెం గ్రామంలోని షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలోని ప్రెసు మడ్డిని ఫ్యాక్టరీ వెనుకభాగము నుండి నిర్దిష్టస్థలములోనికి రవాణాచేసి లారీలు కట్టుటకు ట్రాక్టరు వ్యంతదారు నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి లారులమట్టి రవాణా ఇవ్వబడును. ప్రెసు మడ్డి ఎత్తుటకు, దింపుటకు కూడా కూలీల ఖర్చుతోసహా కలుపుకొని టెండరు ఇవ్వవలెను. టెండరు స్వీకరించుటకు ఆఖరు తేది 25-11-82

స్థలం: పోతిరెడ్డిపాలెం
తేది: 14-11-82


టి. వి హెచ్. సోమేశ్వరశర్మ,
మేనేజింగు డైరెక్టరు

## కోవూరులో తెలుగుదేశం



కోవూరు తెలుగుదేశం పార్టీ బహిరంగసభలో ఉపన్యసిస్తున్న నల్లపరెడ్డిశ్రీనివాసులురెడ్డి. బెజవాడపాపిరెడ్డి, తాలూకా తెలుగుదేశం అధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, చివర్న కోడూరు శ్రీరంగారెడ్డి.

# సంస్మరణ



శ్రీమతి ఉమామహేశ్వరి

జననం : 18-7-64

నిర్యాణం :15-11-81

నీవులేని
ప్రతిక్షణం ఒకయుగం.
సంవత్సరం గడచిపోయింది-
నీవు మమ్మల్ని
ఈ చిమ్మచీకటిలో వదిలివెళ్ళి!
కాదు...కాదు...
నీవెక్కడికీ వెళ్ళలేదు
మాతోనే వున్నావు
మాలోనే వున్నావు!
మా గుండెల నిండుగా
నీ చిరునవ్వుల వెన్నెలలే!
ఎలా మరచిపోగలం నిన్ను?

-ఆర్తితో అందరం.

నెల్లూరు టౌన్ సెంటర్లో - వ్యాపారకూడలిలో ఆఫీసులకు, అందుబాటులో

# * మనోరమ లాడ్జి *

టి. వి. ఎస్. కల్యాణసదన్ ఎదురుగా - ట్రంకురోడ్డు-నెల్లూరు.

## 19-11-82 శుక్రవారం సా॥ 5-30 గం॥

డా॥ పి. మధుసూధనశాస్త్రి M. B. B. S., M. S., F. I. C. S.
మున్సిపల్ కౌన్సిలర్ - నెల్లూరు.
గారిచే ప్రారంభింపబడుచున్నది.

ఈ శుభసందర్భములో అందరికీ ఇదే మా ఆహ్వానము

మనోరమ లాడ్జి ప్రారంభోత్సవ సందర్భంలో మా హార్దిక శుభాకాంక్షలు

శ్రీ తిరుమల వెంకటేశ్వర అండ్ కో
ఐరన్ & హార్డువేర్ మర్చంట్సు
సంతపేట నెల్లూరు ఫోన్ : 3940

శ్రీ వెంకటేశ్వర ఐరన్ ట్రేడర్స్
ఐరన్ & హార్డువేర్ మర్చంట్సు
సంతపేట – నెల్లూరు.
Phone Off : 3876 Resi : 4174

రాధా - మాధవ్
జంట థియేటర్లు – నెల్లూరు.

రామా స్టీల్ ట్రేడర్స్
హెూల్ సేల్ ఇనుప వ్యాపారులు
ట్రంకురోడ్డు – నెల్లూరు.
Phone Off : 5717 Resi : 4214

పైడా సుబ్బరామశెట్టి అండ్ కో
సంతపేట - నెల్లూరు.
Phone Off : 3273 Resi 3102

సప్తగిరి లాడ్జి
ట్రంకురోడ్డు - నెల్లూరు.
ప్రొ : Rtn. K. సత్యనారాయణగారు

వి. శ్రీనివాసులరెడ్డి
విడవలూరు

పి.బి.ఎస్. ఎంటర్‌ప్రయిజెస్
స్టాకిస్ట్ : బ్రిటిష్ పెయింట్స్
సంతపేట – నెల్లూరు

సాధు నారాయణరావు అండ్ కో
సంతపేట - నెల్లూరు.
ఫోన్ : 3920

రొటేరియన్ సాధు నరసింహరావు
నెల్లూరు
ఫోన్ ఆఫీసు : 3908 ఇల్లు : 4511

కామాక్షి స్టీల్స్ కనకదుర్గ స్టీల్ ట్రేడర్స్
ట్రంకురోడ్ – నెల్లూరు.
Phone : 5575 5574

రాజ్ కిషోర్ లాడ్జి
బృందావనం : నెల్లూరు

ఆంధ్రాఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ & కో.
ట్రంకురోడ్ : : నెల్లూరు

నోబుల్ హార్డువేర్స్
ఐరన్ & హార్డువేర్ మర్చంట్సు సంతపేట – నెల్లూరు.
Phone Off : 5133 Resi : 5160

లీడర్ ఆగ్రో యిండస్ట్రీ
ట్రైలర్లు & అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్స్
వి. ఆర్. కాలేజి ఎదురుగా ట్రంకురోడ్డు-నెల్లూరు.
Phone Off : 4543 Resi : 3818

పైడా శేషయ్యశెట్టి అండ్ కో
ఇనుము మరియు హార్డువేర్ వ్యాపారులు
సంతపేట-నెల్లూరు ఫోన్ : 3446

సూరి అండ్ కంపెనీ
డీలర్స్-రైసుమిల్లు సామానులు-గుడ్ ఇయర్ స్టాకిస్టులు
సంతపేట – నెల్లూరు

రాధా శిల్క్ హౌస్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

రాజా స్టీల్స్
ఇనుము హార్డువేర్, పెయింట్స్ మర్చంట్స్
జవహర్‌లాల్‌రోడ్డు - నెల్లూరు
(4 Town పోలీస్‌స్టేషన్ దగ్గర)

ది మద్రాసు స్టీల్ & హార్డువేర్ కంపెనీ
రామప్పశెట్టి స్ట్రీట్ - మద్రాసు.

మనోరమ లాడ్జి

మనోరమ లాడ్జి

